లచ్చమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, పరకాల, నర్సంపేట మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడికి మాతృవియోగం

నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యేలు చల్లా, పెద్ది

సంగెం, మార్చి 18: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తల్లి పసునూరి లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం కాపులకనపర్తికి చేరుకున్నారు. ఈ సందర్భంగా లచ్చమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే, లోహిత గ్రామానికి చెందిన బొమ్మగాని రవీందర్‌గౌడ్, బొమ్మెర సాయిలు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, బుక్క మల్లయ్య, దొనికెల మల్లయ్య, పులుగు సాగర్‌రెడ్డి, గోవర్ధన్ గౌడ్, వీరాచారి, మన్సూర్‌అలీ, దోపతి సమ్మయ్యయాదవ్ పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి పెద్ది పరామర్శ

నర్సంపేట, మార్చి 18: గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు చలికంటి కొమురయ్య (47) మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతుడి ఇంటికి చేరుకొని కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధితకు టుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ, ఖానాపురం అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వెంకటరామనర్సయ్య, ఖానాపురం మాజీ ఎంపీపీ వీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, రమేశ్, గోనె యువరాజ్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా 18వ వార్డుకు చెందిన ఏ వినోద్(42) గుండెపోటుతో మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్

వర్ధన్నపేట/సంగెం/నర్సంపేట/చెన్నారావుపేట/నెక్కొండ, మార్చి 18: ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్‌మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలు తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరాయి. వర్ధన్నపేటలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన చేపట్టిన దీక్షలను ఆయన ప్రారంభించారు. నాయకులు ముత్యాల మల్లేశ్ మాదిగ, బిర్రు భిక్షపతి, కొమ్మాలు, ముత్యాల సంజీవ, నరేందర్, తుళ్ల స్వామి, గడ్డం రాజు, గడ్డం శేఖర్, పృథ్వీ, కొత్తూరు అంజి, గుండె శేఖర్ పాల్గొన్నారు. సంగెంలో రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతాళ్ల రమేశ్ ప్రారంభించి మాట్లాడారు. వర్గీకరణను అడ్డుకునేందుకు మాలలు కుట్ర చేస్తున్నారని, వర్గీకరణ అమలయ్యే వరకూ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దామెర కిశోర్, కోడూరి రాజు, రాజేందర్, అఖిల్, చరణ్, రాజశేఖర్, రవీందర్, ఎల్లయ్య, ప్రతాప్ పాల్గొన్నారు. అలాగే, వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చెన్నారావుపేటలో చేపట్టిన దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు బర్ల దేవదాస్, యాకూబ్, పరకాల కొమురయ్య, నర్మెట్ట యాదగిరి, బీ రాజు, జంగిలి రాజేశ్, దేవానంద్ పాల్గొన్నారు. నెక్కొండలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి వెంకన్న ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు.

వర్ధన్నపేట: దీక్షలో మాట్లాడుతున్న బిర్రు మహేందర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-332480

డాక్యుమెంట్స్ పోయినది

నేను, గుర్రం మమత W/o కీ॥శే॥ గుర్రం రమేష్, R/o ఇ.నెం. 1-5-935/5/3, సిటిజన్ కాలనీ, పాత అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్. మాయొక్క ఇ.నెం. 5-70/153, ప్లాట్ నెం. 153 పార్ట్, 150 చ.గ. గల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 2471/2007 మరియు లింక్ డాక్యుమెంట్ నెం. 3024/1999 & 4693/2006 గలవి హన్మకొండ నుండి హైదరాబాద్‌కు పోయే క్రమంలో పోయినవి. దొరికినవారు దయచేసి పై అడ్రస్ నందు అందజేయగలరు.

CHANGE OF NAME

★I, BURUGUGADDA JYOTHI W/o BURUGUGADDA UPENDER, R/o H-NO. 1-7-1550, Srinivas Nagar Colony, Balasamudram, Hanamkonda, Hanumakonda Dist - 506001, T.G, have Changed my name from BOORAGADDA JYOTHI W/o BOORAGADDA UPENDAR TO BURUGUGADDA JYOTHI W/o BURUGUGADDA UPENDER. for all purposes
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దరఖాస్తులను వేగంగా పరిశీలించాలి

- ఫీజు చెల్లించిన 665 మందికి క్రమబద్ధీకరణ పత్రాల అందజేత
- దరఖాస్తుదారులు 25 శాతం రిబేట్‌తో ఫీజు చెల్లించేలా ప్రోత్సహించాలి
- సమీక్షలో కలెక్టర్ సత్యశారద

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, మార్చి 18: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై జిల్లాస్థాయి అధికారులతో ఆమె సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు వచ్చిన 41,422 దరఖాస్తుల్లో 4,899 క్రమబద్ధీకరణకు ఆమోదించినట్లు చెప్పారు. ఫీజు చెల్లించిన 665 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేశామన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం 2020 ఆగస్టు 26కు ముందు దరఖాస్తు చేసుకొన్నవారు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని ఈ నెల 31లోగా 25 శాతం రిబేట్‌తో ఫీజు చెల్లించేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సీఈవో ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 7,72,824 మంది ఉన్నారన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీపీవో కల్పన, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హరిశంకర్, ఈవీ శ్రీనివాస్, కే శ్యామ్, సయ్యద్ ఫిరోజోల్లా, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ సత్యశారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తక్కువ నీటి వినియోగంతో అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్‌పాం పంటలు సాగు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఆయిల్‌పాం పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ అందజేస్తుందని తెలిపారు. పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌వో సంగీత లక్ష్మి పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం

కలెక్టరేట్‌లో జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీజీ-ఐపాస్ ద్వారా వివిధ శాఖలకు సంబంధించిన పరిశ్రమలు నెలకొల్పేందుకు ఇప్పటివరకు 84 యూనిట్లకు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అందులో 52 యూనిట్ల మంజూరుకు అనుమతులు ఇచ్చామన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ జిల్లా కమిటీ సమావేశం

అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రంథాలయ సంస్థ జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి బడ్జెట్ అంచనాల ఆమోదంపై తీర్మానం చేశారు. జిల్లాలోని 16 గ్రంథాలయాల అభివృద్ధి, అవి పని చేస్తున్న తీరుపై కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమీక్షలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శశుజాదేవి, డీఈవో జ్ఞానేశ్వర్, డీపీవో కల్పన, ఏపీఆర్వో ప్రేమలత పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్ట్

వరంగల్‌చౌరస్తా: బీఆర్ఎస్వీ నాయకుడు నీలం రాజ్‌కిశోర్‌ను అరెస్ట్ చేసిన మట్టెవాడ పోలీసులు

వరంగల్‌చౌరస్తా/సంగెం/కరీమాబాద్, మార్చి 18: బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన కార్యక్రమాలను నిషేధిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చాయి. దీంతో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా వరంగల్‌కు చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు నీలం రాజ్‌కిశోర్‌ని మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అలాగే, సంగెం మండలంలో విద్యార్థి నాయకులు జున్న రాజుయాదవ్, పోశాల ప్రవీణ్, చిర్ర ప్రేమ్, పురుషోత్తంను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం తెల్లవారుజామునే ఇంటికి వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకోవడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అంతేకాకుండా కేయూ జేఏసీ చైర్మన్‌గా పని చేసిన కత్తెరపల్లి దామోదర్‌ను మిల్స్‌కాలనీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని హెచ్చరించారు. పూటకో మాటతో ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ సర్కార్‌కు ప్రజలు త్వరలోనే మంగళం పాడతారని హెచ్చరించారు.

సంగెం: అరెస్టయిన బీఆర్ఎస్ యూత్ నాయకులు, కరీమాబాద్: పోలీసుల అదుపులో ఉన్న ఉద్యమకారుడు

గీసుగొండ: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవ వేడుకలను మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకుడు రామాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో గుట్ట పైనుంచి కిందకు తీసుకొచ్చి రథంపై ఊరేగించారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గిర్మాజీపేట, మార్చి 18: జిల్లాలో శుక్రవారం ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 49 పరీక్ష కేంద్రాల్లో 287 పాఠశాలలకు చెందిన మొత్తం 9,237 మంది రెగ్యులర్, 155 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు. సెంటర్లలోకి సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రం నుంచి వంద మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు.

మహిళను వేధించిన ఒకరిపై కేసు

సంగెం, మార్చి 18: మహిళను వేధించిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. మండలంలోని మొండ్రాయికి చెందిన ఓ మహిళను అదే గ్రామానికి చెందిన వేల్పుల ఐలయ్య కొంతకాలంగా వేధిస్తున్నాడు. ఈ నెల 17న సాయంత్రం ఇంటి ఎదుట ఉండగా బైక్‌పై వచ్చిన ఐలయ్య మరోసారి వేధించడంతో సదరు మహిళ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లేబర్‌కాలనీ వందఫీట్ల రోడ్డు దారి మళ్లింపు

కాశీబుగ్గ, మార్చి 18: వరంగల్ 18వ డివిజన్ లేబర్‌కాలనీ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు బాలాజీనగర్ మీదుగా వెళ్లే వంద ఫీట్ల రోడ్డులో పెద్ద మోరీ నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ మేరకు వ్యవసాయ ఉత్పత్తులతో వచ్చే వాహనాలను గొర్రెకుంట క్రాస్‌రోడ్డు నుంచి దారి మళ్లించినట్లు ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. ఆయన వెంట కార్పొరేటర్ వస్కుల బాబు ఉన్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తుల పట్టివేత

రాయపర్తి, మార్చి 18: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గుడిపాటి సోమేశ్వర్ కిరాణంలో మంగళవారం టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, సీఐ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సోదాల్లో రూ. 16,450 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుకున్నట్లు ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ తెలిపారు. అనంతరం సోమేశ్వర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపిక



ప్రవీణ్, శిరీష

హనుమకొండ చౌరస్తా, మార్చి 18: హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియామకం కోసం నిర్వహించిన పరీక్షల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రంలో ఉచిత కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. చెన్నారావుపేట మండలం లింగగిరికి చెందిన ప్రవీణ్, పర్వతగిరి మండలం గోపన్నపల్లికి చెందిన శిరీష ఉద్యోగాలు సాధించారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ఖిలావరంగల్: శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న కార్పొరేటర్ ప్రవీణ్

ఖిలావరంగల్/పోచమ్మమైదాన్/నర్సంపేట/కాశీబుగ్గ/, మార్చి 18: పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం పలువురు దాతల సహకారంతో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. వరంగల్ శివనగర్ సర్కారు బడిలో 54 మంది విద్యార్థులకు 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ తన సొంత ఖర్చులతో సామగ్రి అందించారు. వరంగల్ దేశాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేవా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 68 మంది టెన్త్ విద్యార్థులకు సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ వస్తు సామగ్రి అందించారు. వరంగల్ లేబర్‌కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉషోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ మామిడాల రమేశ్‌బాబు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్స్ అందజేశారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట జడ్పీహెచ్ఎస్‌లో టెన్త్ విద్యార్థులకు హెచ్ఎం ఆలూరు రామచంద్రు చేతులమీదుగా పరీక్ష సామగ్రి అందజేశారు.

విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యాబోధన మేలు

శిక్షణ పొందిన టీచర్లతో ట్రస్మా నాయకులు

కరీమాబాద్, మార్చి 18: ప్రయోగాత్మక పద్ధతిలో విద్యాబోధన విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ అన్నారు. ట్రస్మా (వడుప్సా) సైన్స్ అకాడమీ, టెక్ మహేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సైన్స్ టీచర్ల శిక్షణ ముగింపు కార్యక్రమం మంగళవారం ఉర్సుగుట్టలోని జేఎస్ఎంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యాబోధన ఉండాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న పద్ధతిలో పిల్లలకు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో స్రవంతి, డాక్టర్ తుర్కీ, డాక్టర్ రేవతి, డాక్టర్ సత్యానంద్, అబూబకర్, అమీర్, ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు టామీ, రాధాకృష్ణ, సురేశ్, జ్ఞానేశ్వర్, వెంకటేశ్వర్లు, పంచకం నర్సయ్య, హరికుమార్ పాల్గొన్నారు.

రుణాల రికవరీపై దృష్టి సారించాలి



అధికారులతో సమీక్షిస్తున్న మార్నేని

వర్ధన్నపేట, మార్చి 18: వ్యాపారులు, రైతులకు ఇచ్చిన రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆదేశించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలోని డీసీసీబీలో రాయపర్తి, నందనం, ఐనవోలు, వర్ధన్నపేట సొసైటీలు, ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీల మేనేజర్లు, నోడల్ అధికారులు, సొసైటీ సిబ్బందితో రవీందర్‌రావు మంగళవారం సమీక్షించారు. రుణమాఫీ లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలన్నారు. సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కాని రైతుల ఖాతాలు మెరుగుపరిచి, వారికి లబ్ధి కలిగేలా చూడాలన్నారు. సమీక్షలో నోడల్ అధికారి, ఏజీఎం గొట్టం స్రవంతి, బ్రాంచ్ మేనేజర్లు సమత, శ్రావణ్, బద్రూనాయక్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, వర్ధన్నపేట, రాయపర్తి పాక్స్ చైర్మన్లు రాజేశ్‌ఖన్నా, రామచంద్రారెడ్డి, సొసైటీ సీఈవోలు వెంకటయ్య, యాదగిరి, సంపత్, సోమయ్య, సిబ్బంది సురేశ్, సమ్మయ్య, ఉమేశ్ పాల్గొన్నారు.

'రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలి'



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

వరంగల్, మార్చి 18: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులకు రూ. 26 వేల వేతనం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్‌లోని 452 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన విధంగా కార్మికులకు రూ. 16,600, డ్రైవర్లకు రూ. 20,500 వేతనాలు ఫిబ్రవరి నెల నుంచి అమలు చేయాలని కోరారు. వేసవి నేపథ్యంలో కార్మికులకు టోపీలు, భోజనం, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, ప్రకాశ్, నాయకులు పాల్గొన్నారు.

రేపు జేఎన్ఎస్‌లో అథ్లెటిక్స్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 18 : హనుమకొండ, వరంగల్ జిల్లాల అథ్లెటిక్స్ మీట్ కమ్ సెలక్షన్స్ ఈ నెల 20న హనుమకొండలోని జేఎన్ఎస్‌లో నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి తెలిపారు. పోటీలు అండర్-14,16,18, 20 బాలబాలికలు, మహిళలకు 100, 400 మీటర్ల పరుగుపందెం, జావలిన్‌త్రో నిర్వహిస్తామన్నారు. వివరాలకు 93901 04499 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

పర్వతగిరి, మార్చి 18: మండలంలోని గోపనపల్లి శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ ధ్వజస్తంభ మహా ప్రతిష్ఠాపనోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ ప్రధానార్చకుడు భానుప్రకాశ్ నేతృత్వంలో మాజీ మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనలు అందించారు. ఆలయ చైర్మన్ బెల్లం రాధికా రాజ్ ఎర్రబెల్లిని సత్కరించారు. అలాగే, వడ్లకొండలో కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్నారు.

ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా : ఎర్రబెల్లి

రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాల్లో తాను పాలుపంచుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మైలారం గ్రామానికి చెందిన బాద వెంకన్న, రాయపర్తిలోని ఎస్సీకాలనీకి చెందిన అయిత వెంకన్న కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్, నాయకులు రంగు కుమార్, పూస మధు, రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, సంపత్, వెంకటయ్య, బాలరాజు, రాంచందర్, యాదగిరి, సుధాకర్, రామ్‌యాదవ్, రాజబాబు, వెంకటేశం, రవి, శంకరయ్య, యాకయ్య ఉన్నారు.

ముఠాను పట్టుకుంటాం : ఎస్సై

నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

తవ్వకాలను పరిశీలిస్తున్న ఎస్సై గోవర్ధన్

నల్లబెల్లి, మార్చి 18: గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్న ముఠాను పట్టుకుంటామని ఎస్సై గోవర్ధన్ అన్నారు. మండలంతోపాటు నర్సంపేట డివిజన్‌కేంద్రంలో కొందరు ముఠాగా ఏర్పడి నియోజకవర్గ వ్యాప్తంగా పాత ఆలయాల్లో రాత్రి వేళల్లో గుప్తనిధుల తవ్వకాలు చేపడుతున్న విషయాన్ని ఈ నెల 17న నమస్తే తెలంగాణ వెలుగులోకి తెచ్చింది. ఆదివారం రాత్రి కొందరు వ్యక్తులు శనిగరం గ్రామ శివారులోని పాత శివాలయంలో తవ్వకాలు చేపట్టి క్షుద్రపూజలు నిర్వహించారు. స్పందించిన ఎస్సై మంగళవారం శివాలయాన్ని పరిశీలించారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కాకతీయుల కళా సంపదను గుప్తనిధుల కోసం ధ్వంసం చేస్తున్నారని, ముఠా గుట్టురట్టు చేస్తామని హెచ్చరించారు.

ఎంజీఎంహెచ్‌కు నూతన పరికరాలు

పరికరాలను ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

వరంగల్‌చౌరస్తా, మార్చి 18: వరంగల్ ఎంజీఎం దవాఖానకు అపోలో హాస్పిటల్ బిలియన్ హార్ట్స్ బీటింగ్ ఫౌండేషన్ ఆధునిక యంత్ర పరికరాలు అందించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయలక్ష్మి మంగళవారం ఫౌండేషన్ ప్రతినిధి సుధా జిజారియాతో కలిసి రేడియంట్ వార్మర్స్, ఫొటో థెరపీ యంత్ర పరికరాలను పీడియాట్రిక్ వార్డు నవజాత శిశువుల విభాగంలో ప్రారంభించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంజీఎం సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అపోలో హాస్పిటల్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ. 5 లక్షలతో రెండు రకాల ఆరు యంత్ర పరికరాలు అందించడం అభినందనీయమన్నారు.

కళాశాలను సీజ్ చేస్తున్న బల్దియా అధికారులు

జయ నర్సింగ్ కళాశాల సీజ్

రూ. 44 లక్షల ఆస్తి పన్ను బకాయి

వరంగల్, మార్చి 18: మూడేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని జయ నర్సింగ్ కాలేజీపై బల్దియా అధికారులు కొరడా ఝులిపించారు. రూ. 44 లక్షల ఆస్తి పన్ను బకాయి ఉన్నా చెల్లించడం లేదు. పలుసార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో రెడ్ నోటీసు జారీ చేసి మంగళవారం డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాశాలను సీజ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆస్తులు జప్తు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటి వరకు 356 ఆస్తులు జప్తు చేశామని వెల్లడించారు. నగర ప్రజలు ఆస్తి, నల్లా పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌వో యూసుఫొద్దీన్, ఆర్ఐలు సురేశ్, రజిని, భరత్‌చంద్ర, శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

'మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి'

గీసుగొండ, మార్చి 18: వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ వెంకటనారాయణ అన్నారు. మండలంలోని వంచనగిరిలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మోకిడి పీరయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. దేశంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా నేటికీ 75 శాతం మందికి ఉపాధి ఇస్తున్న మన వ్యవసాయ రంగాన్ని పాలకులు సంక్షోభంలోకి నెట్టవేశారని వెంకటనారాయణ ఆరోపించారు. సాంకేతిక నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోయాని విమర్శించారు. విత్తనాలు, ఎరువులు 75 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

దుగ్గొండి, మార్చి 18: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై మండలంలోని మల్లంపల్లి పల్లె దవాఖానలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ఐ.ప్రకాశ్ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్‌లో డాక్టర్ అరుణ్‌జిత్, ఇక్బాల్‌తో పల్లెదవఖాన పరిధిలో చేపట్టిన వ్యాధినిరోధక టీకాలు, కుష్టువ్యాధి నిర్మూలన, బోధకాలు, నులిపురుగుల నివారణ, మలేరియా, డెంగ్యీ, గర్భిణుల ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఓపీ సేవలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్, మేనేజర్ అనిల్ కుమార్, డీఎంపీవో అర్చన, డాక్టర్ కిరణ్‌రాజ్, రాకేశ్, భరత్‌కుమార్, సీహెచ్‌వో సలోమి, సాంబయ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

తెలుగు పంచాంగం ప్రపంచానికి కాలజ్ఞానం

వరంగల్‌చౌరస్తా, మార్చి 18: తెలుగు పంచాంగం ప్రపంచానికి కాలజ్ఞానం లాంటిదని తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ అన్నారు. గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం శ్రీమాన్ జగన్నాథం విష్ణువర్ధనాచార్యులతో గుణించిన జగన్నాథ పంచాంగాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భౌగోళిక అంశాల ఆధారంగా భవిష్యత్‌ను తెలియజేయడం సనాతన ధర్మాన్ని అనుసరిస్తూ గుణించే పంచాంగానికి మాత్రమే సాధ్యమన్నారు. ఉపేంద్ర స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.